



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 634 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర గురువారం 08 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం




## అక్రమ మట్టి రవాణా...

### పట్టించుకోని అధికారులు

పి.గన్నవరం, సింహగర్జన ఏపీ స్టేట్ ఇంచార్జ్, జనవరి 07 : పి.గన్నవరం మండలం బెల్లంపూడి లంకలో నుంచి రాత్రి సమయాలలో మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్నా... సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్న తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీకి చెందిన ఒక వ్యక్తి టిప్పర్లతో రాత్రి సమయంలో జొన్నాడ వద్ద ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తున్న తీరుపట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలలో పర్యావరణం దెబ్బతినడమే కాకుండా, భారీగా నది కోతకు గురై,



సమీపంలో పంట పొలాలు నాశనం అయ్యి, రైతులు భారీగా నష్టపోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై స్థానికులు సంబంధిత తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా, ఆమె స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు నేరుగా పిర్యాదు చేయడంతో, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి కఠినమైన ఆదేశాలు ఇవ్వడంతో పి.గన్నవరం తహసీల్దార్ పి.శ్రీపల్లవి తన కార్యాలయ సిబ్బందిని ఉరుకులు పరుగులు మీద అక్కడికి పంపారు. మట్టి తవ్వకాలను పూర్తిస్థాయిలో తహసీల్దార్ పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై స్థానికులు నేరుగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు పిర్యాదు చేసి,రాత్రులు అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరగకుండా, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది చే గస్తీ పెట్టాలని ప్రజలు కోరారు.



## 'ఐబొమ్మ' రవి బెయిల్ పిటిషన్ కొట్టివేత

-బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో రవి పిటిషన్

-రవికి విదేశీ పౌరసత్వం ఉందని కోర్టుకు తెలిపిన పోలీసులు

-బెయిల్ ఇస్తే విదేశాలకు పరారయ్యే అవకాశం ఉందని వెల్లడి







## గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చన్న చంద్రబాబు

-కొందరు మాట్లాడుతున్న మాటలు తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్య

-రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచొద్దని హితవు -వైసీపీ అక్రమాలపై దర్యాప్తు చేస్తున్నామని వెల్లడి

-రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపాటు

ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణతో నీటి వివాదాలపై సున్నితంగా, స్పష్టంగా స్పందించారు.గోదావరి నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, సముద్రంలోకి పోతున్న నీటిని ఎవరైనా వాడుకోవచ్చని చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పడం సరికాదని, నీటి విషయంలో రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరారు. "తెలుగు జాతి ఒక్కటే... ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రెండు రాష్ట్రాల మధ్య విరోధాలు పెంచుకుని ఇతరులు ఆనందించే పరిస్థితి రావొద్దు" అని హితవు పలికారు.కొందరు మాట్లాడుతున్న మాటలు వింటుంటే... ఆ రాజకీయాలేమిటో తనకే అర్థం కావడం లేదని చంద్రబాబు అన్నారు. గోదావరి నది పైభాగంలో దేవాదుల ఉందని... దేవాదుల నుంచి నీళ్లు వస్తే కింద ఉన్న పోలవరానికే వస్తాయని, కిందికి వచ్చే నీళ్లకు అభ్యంతరం చెబితే అర్థమేమీ ఉండదని అన్నారు. తాము ఎప్పుడూ దేవాదులకు వ్యతిరేకం కాదని, తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు.

## చిరు, ప్రభాస్ సినిమాల నిర్మాతలకు హైకోర్టులో ఊరట

టికెట్ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలకు మేలు సింగిల్ బెంచ్ తీర్పు ఈ చిత్రాలకు వర్తించదని స్పష్టం చేసిన కోర్టు




## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్..

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు

-తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి




## ఇకపై పోటీ చేయను..

-రాజకీయాల నుంచి తప్పుకుంటా: కామినేని శ్రీనివాసరావు




## తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు.

### మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు..




విశాఖపట్నం,జనవరి7 : అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది.

# ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ అభ్యుదయ వాదులకు “ఆహ్వానం“

## -ఆంధ్రుల భవిష్యత్ కోసం ఆంధ్ర మాత కన్నీరు పెడుతుంది మిత్రమా..



రాజకీయ కాలుష్యానికి తావులేని నూతన ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ పేదరికం లేని సంపన్న రాష్ట్రం అని నిరూపిద్దాం. ఆలస్యం లేని మీ త్యాగాల కోసం, ఈ మహోన్నత ఉద్యమంలో మీ భాగస్వామ్యం కోసం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఎదురు చూస్తుంది. రాజకీయ ఉజ్వల భవిష్యత్ కోసం ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతి కోసం “రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్“ పార్టీ సామాజిక స్పృహగల కార్యోన్ముకులను ఆహ్వానిస్తున్నాము. భారతదేశ చరిత్రలో న్యాయవాదులది, జర్నలిస్ట్ లది, యువతీ యువకులది, విద్యావంతులైన మేధావులది ఎంతో కీలక పాత్ర వుందని గ్రహించి మరో స్వాతంత్ర్య పోరాట ఉద్యమంగా బావించి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరుచున్నాము. ఆంధ్రప్రదేశ్ లో గల 175 అసెంబ్లీ స్థానాలకు కో-ఆర్డినేటర్లుగాను, 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు కన్వీనర్లుగాను, ఆంధ్రరాష్ట్రంలో గల 28 జిల్లాలకు అధ్యక్షులు /కార్యదర్శిలుగాను బాధ్యతలు నిర్వహించుటకు విజ్ఞులైన మీకు పిలుపు నిస్తున్నాము.

ఆశక్తి గలవారు తమ తమ పూర్తి వివరములను పంపించగలరు

.చిరునామా : - మేడా శ్రీనివాస్ , పీహా, గావీ, పీహా (జర్నలిజం) పీహా(వీయఎఒ)వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్,ప్రధాన కార్యాలయం,డోర్ నెం : 12-11-113,ఆర్యాపురం,అర్పిసి వీధి, (ఆర్పిసి భవన్), రాజమండ్రి - 533104, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.మొబైల్ : 9248777222.జై ఆంధ్రప్రదేశ్ - సేవ్ ఆంధ్రప్రదేశ్

# వెలుగుల పూదోట




అంతయూ తానై
అడుగడుగునా ఉంటుంది
ఆంక్షలు ఎన్ని పెట్టినా
ఆలోచనతో దాటేస్తుంది
అబ్బురపరచే ఆత్మవిశ్వాసాన్ని అణువణువు
నింపుకుని
నిండుకుండలా మెలుగుతుంది
మౌక్తిక మనస్వి తాను
మృత్యువే ఆవహించినా
చలించక ముందుకు సాగే
మహా ప్రభంజనం తాను...

పురిటి నొప్పిని జయించి మళ్లీ పునర్జన్మించినట్లు,
కొత్త ఆశలు చిగురించిన వేళ నూతనంగా
అడుగులు కదిలినట్లు, ఎంతటి ఉన్నతమైన అర్థాలో
ఈ రచయిత అక్షరాలలో....

- ఇక కవిత్వం విషయానికి వస్తే...

- శీర్షిక : వెలుగు సునామీ

మహిళా...!
నింగిని ఎగసే విజయకేతనానివి నువ్వే
ఆకాశమే నీ హద్దుగా
ఆలోచనాత్మకంగా పయనించు...

కుటుంబ క్షమమే ధ్యేయంగా
నిరంతరం విశ్రమించని శ్రమదాతవు నువ్వే
వెలకట్టలేని మౌక్తికంలా ఆత్మవిశ్వాసంతో
ప్రకాశించు...

హక్కుల కోసం ఆది నుంచి
ఇంటా బయటా పోరాడుతున్న ధీశాలివి నువ్వే
సమరధీరవై శంఖారావంతో ప్రభవించు...

పుట్టింటి అందమని మెట్టినింటి చందమని
అందలం ఎక్కించే ఈ లోకంలో
సత్యాన్వేషణ చేసేది నువ్వే
కార్యోన్ముఖ శక్తివై కర్తవ్య దీక్షతో ఉద్యమించు...

నువ్వో అపురూపమే, నువ్వో అనన్యమే
అవకాశం ఎప్పుడూ నీ దగ్గరకు రాదు
అందిపుచ్చుకో యుక్తిమంతంగా ...

ఈ లోకంలో అడుగడుగునా
నీకు ఆంక్షల కంచెలే, అనుమానాల ఈటెలే
అచంచల విశ్వాసం తో అధిగమించు...

ప్రతి సూర్యోదయంలో నీకో పుట ఉందని
చరిత్ర గ్రంథంలో ఓ అధ్యాయం నీవని
నీ చరిత్ర నువ్వే గర్వంగా రాసుకో...

నీ విజయానికి ఈలోకం సమస్తం విస్మయపడేలా
ప్రతి నిముషం అప్రమత్తత పహారా కాస్తుంటే
వెలుగు సునామీలా విజృంభించు...!!

- రచయిత : శాంతి కృష్ణ

- సమీక్ష

ఆకాశాన్నే కాదు, అంతరిక్షన్ని కూడా చేరుకున్నాయి
ఆడపిల్ల విజయకేతనాలు.
ఆలోచనను పునికి పుచ్చుకుని, అవరోధాలను
అధిగమించి, తనతో తాను యుద్ధం చేస్తూ గగనాన్ని
చుట్టేస్తుంది అని ఆడపిల్ల గురించి అర్థవంతంగా
వ్యక్తీకరించారు రచయిత.

కుటుంబ క్షమం కోసం, సేద తీరక నిరంతరం
శ్రమిస్తూనే ఉంటుందని, ఆమె ఆత్మవిశ్వాసాన్ని
వెలకట్టలేని ముత్యంతో పోల్చి చెప్పారు.

హక్కుల కోసం ఆది నుంచి ఇంటా బయట
పోరాడుతున్న ధీరశాలి అని,
ఆమె పుట్టింటికి అందమని మెట్టినింటికి చందనం
అని అందలం ఎక్కిస్తున్నా , సత్యాన్వేషణ చేస్తూ
కార్యోన్ముఖ శక్తిలా కర్తవ్య దీక్షతో ఉద్యమిస్తూనే
ఉంటుందని ఎంతో ఉన్నతంగా వివరించారు స్త్రీ
ఆవేదన మరియు ఉన్నతి గురించి.

అవకాశం కోసం ఎదురు చూడక, తెలివిని
ఉపయోగించి విజయ పదానికై కార్యసాధన
చేసుకోవాలని, ఈ లోకంలో అడుగడుగునా
ఆడపిల్లకు వేసేవి ఆంక్షలు కంచలేనని,
అనుమానాల ఈటలేనని వాటన్నిటిని ఆచంచల
విశ్వాసంతో అధిగమించమని రచయిత ఎంతో
భావోత్మకమైన అనుభవాన్ని, భావాన్ని
వ్యక్తీకరించారు.

ప్రతి సూర్యోదయం ఒక పుట అవుతుందని , చరిత్ర
గ్రంథంలో మహిళ ఒక అధ్యాయం అని, తన
చరిత్రను తానే గర్వంగా రాసుకోమని, సమస్త లోకం
ఆమె విజయాన్ని చూసి విస్మయపడేలా వెలుగులు
వెదజల్లమని, ప్రతి నిమిషం అప్రమత్తతతో
మెలగమని, వెలుగుల సునామీల విజృంభించమని
అద్భుతమైన భావవ్యక్తీకరణతో అమూల్యమైన
రచనను అందించారు రచయిత.

ఒక ఆడపిల్ల ఉన్నతి గురించి
ఆమె ఎదుర్కొంటున్న సమస్యల గురించి
తీసుకోవలసిన నిర్ణయాల గురించి
ఆమెని వంచించే జనుల గురించి
అవకాశం చూసుకుని వాడుకునే క్షణాల గురించి
ఆమె ఉన్నతికై త్యజించే కొన్ని బంధాల గురించి
అప్రమత్తంగా ఉండాలని
పహారా కాసుకోవాలని
చరిత్రలో గర్వంగా ఆమె గురించి చెప్పుకోవాలని
ఆమె ఎదుర్కోవలసిన అవమానాలు, అనుమానాల
గురించి సజీవంగా వివరించారు రచయిత.

సత్యాన్వేషణ చేస్తూ
పరిస్థితులను దాటుకుంటూ ముందుకు పోవాలని
కుటుంబ క్షమానికై ధైర్యశాలిగా నిలబడిన ఓ
మహిళా
వేవేల వందనాలు తల్లి....

ఇలాంటి మరెన్నో రచనలు చేస్తూ సాహితీ
ప్రపంచంలో మీ రచనలు ఎందరో పాఠకుల
హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని,
ఉన్నతమైన మీ ఆలోచనలను ఆసరాగా తీసుకుని
నేటి సమాజం ముందుకు పోవాలని మనస్ఫూర్తిగా
కోరుకుంటున్నాను.

- సమీక్ష : పోలగాని భాను తేజశ్రీ

# తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. ?

ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్షించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని
ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

# ఖమ్మం జిల్లా మంత్రులపై

## కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

# ‘ఐబొమ్మ’ రవి బెయిల్ పిటిషన్ కొట్టివేత

ఐబొమ్మ రవికి నాంపల్లి కోర్టులో చ్చుదురైంది. బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన కోర్టు.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను తోసిపుచ్చింది. సినిమా పైరసీ వెబ్ సైట్ ‘ఐబొమ్మ’ వ్యవహారంలో సైట్ నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసిన పోలీసులు.. సైబర్ క్రైమ్ చట్టాల కింద ఐదు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం జైలులో ఉన్న రవి బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా రవిపై నమోదైన కేసులు ప్రస్తుతం విచారణ దశలో ఉన్నాయని పోలీసులు కోర్టుకు వెల్లడించారు. రవికి విదేశాల్లో పౌరసత్వం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బెయిల్ మంజూరు చేస్తే రవి విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని తెలిపారు. దీంతో న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# చిరు, ప్రభాస్ సినిమాల నిర్మాతలకు హైకోర్టులో ఊరట..

సంక్రాంతి బరిలో నిలిచిన ‘ది రాజాసాబ్‘, ‘మన శంకరవరప్రసాద్ గారు‘ చిత్రాల నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ రేట్ల పెంపుదలపై నిర్మాతలు చేసుకున్న వినతిని పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో ‘ది రాజాసాబ్‘ జనవరి 9న, చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘మన శంకరవరప్రసాద్ గారు‘ జనవరి 12న విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోల కోసం నిర్మాతలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని, హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్, టికెట్ రేట్ల పెంపును నిరాకరిస్తూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు ‘పుష్ప-2‘, ‘ఓజీ‘, ‘అఖండ2‘, ‘గేమ్ ఛేంజర్‘ వంటి చిత్రాలకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ రెండు సంక్రాంతి చిత్రాలకు ఆ తీర్పు వర్తించదని తేల్చిచెప్పడంతో నిర్మాతలకు ఊరట లభించినట్లైంది.

# ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్..

ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఈరోజు మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మీ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకూ లాభమేనని, మిగులు నీటిని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో నిల్వ చేసుకోవచ్చని సూచించారు.కృష్ణా నదిలో నీళ్లు తక్కువగా ఉండటంతో పైన ప్రాజెక్టులు కడితే నష్టమని, కానీ గోదావరి డెల్టాను కాపాడుకుని కృష్ణా-గోదావరి అనుసంధానం చేస్తే ఇబ్బంది ఉండదని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై కొందరు చేస్తున్న వ్యాఖ్యల్లో అర్థం లేదని, అబద్ధాలను వందసార్లు చెబితే నిజమవుతుందని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.పోలవరం ఆలస్యంపై గత వైసీపీ ప్రభుత్వాన్ని చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వం వల్లే 6-7 ఏళ్లు ఆలస్యమైందని, డయాఫ్రం వాల్ పాడైందని ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పిన తర్వాతే వాళ్లకు తెలిసిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా డయాఫ్రం వాల్ కడుతున్నామని, ఫిబ్రవరి 15లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ అక్రమాలపై దర్యాప్తు జరుగుతోందని, కానీ దర్యాప్తు పేరుతో కాలయాపన చేసుకుంటూ పోతే, పనులు పూర్తి చేయడానికి చాలా కాలం పడుతుందని చెప్పారు. అనుమతులు లేని ప్రాజెక్టులకు రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టారని... ఎన్జీటీకి రూ. 100 కోట్ల జరిమానా కట్టారని దుయ్యబట్టారు.

# ఇకపై పోటీ చేయను..

ఏపీ బీజేపీ సీనియర్ నేత, కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు సంచలన ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ఆయన ప్రకటించారు. రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎప్పుడో అనుకున్నానని, కానీ అందరూ కోరుకోవడంతో పాటు బలవంతం చేయడంతోనే 2024 ఎన్నికల్లో పోటీ చేశానని ఆయన అన్నారు. అనూహ్యంగా ఎవరూ ఊహించని విధంగా భారీ మెజారిటీతో విజయం సాధించానని చెప్పారు.తాను కానీ, తన కుటుంబంలో, ఎవరూ కానీ ఇకపై ఎన్నికల్లో పోటీ చేయబోమని కామినేని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా మంచి పనులు చేసి, సమాజానికి ఉపయోగపడేలా పేరు తెచ్చుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో... నియోజకవర్గంలో అక్రమాలు, అన్యాయాలు జరిగితే ఎవరినీ ఉపేక్షించబోమని కఠిన హెచ్చరిక కూడా చేశారు. ఎవరైనా తప్పు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు కామినేని శ్రీనివాసరావు మంచి సందేశం ఇచ్చారు. పండుగలో జూదాలు ఆడటం మానేసి, మన సంప్రదాయ క్రీడలే ఆడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ‘జూదాలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు’ అనే నినాదం కూడా ఇచ్చారు.

# కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి

ఈ సందర్భంగా పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శునకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధుల్లో, స్కూళ్లు, విద్యాసంస్థల చుట్టుపక్కల కుక్కలు సంచరించాల్సిన అవసరం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. వీధుల్లో సంచరించే ప్రతీ కుక్క మనుషులను కరవకపోవచ్చు కానీ రోడ్లపై అవి అడ్డదిడ్డంగా పరుగులు పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మాత్రం ఉందని ధర్మాసనం పేర్కొంది.

# కోట రామ ప్రసాద్ ను ఘనంగా సత్కరించిన శోభిత్ వర్మ కళాకారుల సంఘం

ఉంద్రాజవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 07 : మరుగున పడిన కళారూపాలను వెలికి తేవడం, ప్రతిభావంతులైన కళాకారులను, సేవా తత్పరత కలిగిన సంఘసేవకులను గుర్తించి గౌరవించడమే లక్ష్యంగా తమ శోభిత్ వర్మ చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్.వి.కళాకారుల సంఘం పనిజేస్తున్నదని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులడు, ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ కళాప్రపూర్ణ డా.చల్లగాలి శ్రీనివాస్ వర్మ అన్నారు. గత సంవత్సరం ఏప్రియల్ నెల నుండి ప్రతీ నెలా తమ సంస్థ తరపున ముగ్గురు కళాకారులు, ముగ్గురు సంఘ సేవకులు మొత్తం ఆరుగురిని ఘనంగా సత్కరిస్తున్నట్లు డా.చల్లగాలి శ్రీనివాస్ వర్మ వివరించారు. నెల నెలా కళా వెన్నెలలో భాగంగా, రాజమహేంద్రవరం గోదావరి నది తీరంలోని ్నాన సరస్వతి ఘాట్ లోని జ్ఞానసర్వతీ దేవి ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో స్టేజి మరియు సినీ కళాకారులు కిలారు ఝూన్సీ రాణి (రాధిక), ప్రముఖ ఇంద్రజాలికులు అల్లూరి జానకి రామరాజు, తూర్పు గోదావరి జిల్లా, ఉంద్రాజవరం మండలం, పాలంగి గ్రామానికి చెందిన ప్రముఖ టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్ లను మరియు సంఘ సేవకులు చక్రాల సుధాకర్ రాజు, ఎస్.లిల్లెమ్మ, ఇరుగుల రాజశేఖర్ రెడ్డి లను దుశ్శాలువాలు, పూలమాలలు, మెడల్స్, అభినందన సన్మాన పత్రములు, ప్రశంసా పత్రంలతో ముఖ్య



అతిథులు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు మెడపాటి పాపిరెడ్డి, మానవ హక్కుల మహిళా చైర్మన్ గుత్తాకుల శిరీషరాణి, శోభిత్ వర్మ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ కళాప్రపూర్ణ డా. చల్లగాలి శ్రీనివాస్ వర్మ ప్రభృతులు సత్కరించారు. సంఘ పక్షాన ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండపాక సుబ్బు, మెడపాటి పాపిరెడ్డి, గుత్తాకుల శిరీష్గరాణిలను సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, సభ్యులు దుశ్శాలువాలు, పూలమాలలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.హెచ్.వి.రమా దేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతీ పీఠం అధ్యక్షుడు తోట సుబ్బారావు, సంఘం సహాయ సలహాదారులు యం.కృష్ణమాచార్యులు, గౌరవ



సలహాదారులు పాబోలు ఆంజనేయులు, సినీ ఆర్టిస్ట్స్ సప్లైదారులు కోరుకొండ కుమార్, వారి అసిస్టెంట్, ఆర్టిస్ జై, సన్మాన గ్రహీతల బంధుమిత్రులు, కళాభిమానులు, ప్రేక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నారా లోకేష్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ ప్రార్ధనా గీతం ఆలపించారు. అంతర్వేదికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు అల్లూరి జానకి రామరాజు తమ ఇంద్రజాల ప్రదర్శనతో ప్రేక్షకులను ఉల్లాసపరిచారు. టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ తమ నటన, సినీ సంభాషణలతో సభాసదులను అలరించారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, శోభిత్ వర్మ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డా. చల్లగాలి శ్రీనివాస్ వర్మలను గజమాలతో సత్కరించారు. తమకు జరిగిన సన్మానానికి సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు



# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే కదిరి

మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 07 : గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి వైసీపీ పార్టీని బలోపేతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు. బుధవారం విశాఖపట్నంలోని వైసీపీ కేంద్రకార్యాల్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె.రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరశీలకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం రాబోయే 45 రోజుల పరిధిలో పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీలు పూర్తి చేయాలన్నారు. సమర్ధవంతమైన నాయకుల్ని ఎన్నుకోవాలని ఈ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత అవకాశాలు కలిపిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచక పాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని సూచించారు .ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్, టి.విజయకుమార్, సి.హెచ్.వెంకటరామయ్య, ఎమ్మెల్సీ కుంభ రవి, నియోజకవర్గ సమన్వయ కర్తలు టీ.ఎస్.దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మజ్జి సిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సామాజిక సంఘ సంస్కర్తలు మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

నంద్యాల .7నంద్యాల:సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ గార్ల జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యకురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షురాలు కటికే భాను ఆధ్వర్యంలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అధ్యక్షతన నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం నందు గల మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పులే ల విగ్రహా దాత నక్కలమిట్ట శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి,ఎం.ఈ.వో లు సోమశేఖర్, అబ్రహం, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియదాసు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు సురేంద్ర , మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే ల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3 వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించడం ఆనందంగా వుందనివారు అన్నారు. విద్యార్థులు పూలే అంబేద్కర్ ల ఆలోచనా విధానంతో



మహనీయుల అడుగు జాడల్లో నడిచి వారి భవిష్యత్తుని ఉన్నతంగా మార్చుకోవాలని తెలిపారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డ మరియు విద్యార్థులు ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి ,బేతంచర్ల మండల అధ్యక్షురాలు కొమ్ము పెద్దక్క, వెంకటలక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేనిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీజీబీ మేనేజర్

మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 07 : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డి పామూరు పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని, డిపాజిట్ల ద్వారా నగదు జమ చేయాలని కోరారు. తక్షణమే స్పందించిన దారపనేని ఖాతాదారులకు మెరుగైన సేవలు



అందించాలని, సకాలంలో రైతులకు పంట రుణాలు ఇచ్చే విధంగా చూడాలని దారపనేని పేర్కొన్నారు. అనంతరం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకుడు యరశింగు రాయుడు మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డిని పట్టు వస్త్రంతో సన్మానించారు.

# సంక్రాంతి సందర్భంగా నల్లమడుగుల గ్రామంలో బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు

మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 07 : సంక్రాంతి పండుగ సందర్భంగా సి.యస్.పురం మండలం నల్లమడుగుల గ్రామంలో జనవరి 14 నుండి 16వ తేదీ వరకు ప్రకాశం, నెల్లూరు జిల్లా స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సూరిపోగు ఆంటోని, ఎలికా పిచ్చయ్య తెలిపారు.

# బి.ఎస్.ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 07 : సంక్రాంతి పండుగ సందర్భంగా సి.యస్.పురం మండలంలో బి.ఎస్.ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంటును రాష్ట్రస్థాయిలో సి.యస్.పురం గ్రామంలో బుధవారం రోజు కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి.యస్.పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బోయల్ల నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ శ్రీ రామ్ పద్మావతి మరియు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# “జిందగీ ఇన్ టు షేడ్స్“కి ఈ స్థాయి స్పందన ఊహించలేదు

## ఫిల్మ్ మేకర్ డాలీ తోమర్



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 07 : ఓంషీల్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన డాక్యుమెంటరీ “జిందగీ ఇన్ టూ షేడ్స్”తో డాలీ తోమర్ హృదయాన్ని తాకే కథనాన్ని తెరపైకి తీసుకొచ్చారు. డాలీకి సినిమామేకింగ్ అంటే కేవలం వృత్తి కాదుడ సర్వస్వం. భావోద్వేగాలు, మానవ సంబంధాల ప్రయాణమే ఆమె సినిమా. ఈ డాక్యుమెంటరీ మొదటి ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా అయిన ఇఫ్తేకర్ షరీఫ్ జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరిస్తుంది. రెండు దేశాలు, రెండు సంస్కృతుల మధ్య తన జీవితాన్ని ఎలా అర్థవంతంగా సాగిస్తున్నాడో ఈ చిత్రం చూపిస్తుంది. ఈ ప్రయాణం మొదలైన నగరం కావడంతో హైదరాబాద్‌ను ప్రీమియర్ వేదికగా ఎంచుకున్నారు డాలీ. ఇది ఆయన పుట్టిన గడ్డ, భావోద్వేగాల కేంద్రం, అలాగే ఆయన విజయంతో ముడిపడి ఉన్న నగరం.చికాగోలో ఇఫ్తేఖార్, ఎన్నో ఏళ్లుగా పత్రాలు లేకుండా విదేశాల్లో జీవిస్తున్న భారతీయులకు సహాయం చేస్తూ, వారిని సురక్షితంగా స్వదేశానికి చేర్చిన దృశ్యాలను డాలీ ప్రత్యక్షంగా చూసారు. ఆ మానవీయత ఆమె హృదయాన్ని తాకి, ఈ డాక్యుమెంటరీ రూపొందించేలా చేసింది. దర్శకుడు రజనీష్ దూబే సున్నితంగా తెరకెక్కించిన ఈ చిత్రానికి, దేవు నామ్‌దేవ్ అందించిన ఎడిటింగ్ భావోద్వేగ గాఢతను పెంచింది. డాలీ తోమర్




స్వయంగా రూపకల్పన చేసిన నేపథ్య సంగీతం చిత్రానికి ఆత్మను అందించింది. నిర్మాతలు ఖుర్రం సయీద్ మరియు కల్పనా రాజ్‌పుత్ మద్దతుతో రూపొందిన ఈ డాక్యుమెంటరీకి, అంతర్జాతీయ సినిమా వేదికల నుంచి, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. భావాలు సరిహద్దులు దాటుతాయని మరోసారి ఈ చిత్రం నిరూపిస్తోంది.

# ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్లో సరికొత్త లేయర్స్ ఉన్న చిత్రం స‘కుటుంబానాం : హీరో దీక్షిత్ శెట్టి

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 07 : హెచ్.ఎన్.జి సినిమాస్ ఎల్.ఎల్.పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన, దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం స‘కుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. ఈ చిత్రాన్ని చూసిన హీరో దీక్షిత్ శెట్టి స్పందిస్తూ “ఒక సరికొత్త కాన్సెప్ట్ తో వచ్చిన చిత్రం స‘కుటుంబానాం. సినిమాలోని క్యారెక్టర్స్ ఇంకా



అలాగే సినిమాలో కొన్ని ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ లో సరికొత్తగా లేయర్స్ చూపించడం అనేది చాలా కొత్తగా అనిపించింది. ఈ సినిమాలో హీరో రామ్ కిరణ్ నటన చూసి కొత్త వాడిలా అనిపించలేదు. తనలోని స్ఫూర్తిని ఎంత పెట్టి ఈ సినిమాలో నటించారు. ఒక కొత్త నటుడుకి మంచి కథ అలాగే టీం దొరకడం చాలా కష్టం కానీ ఇతనికి అలా దొరకడం చాలా అదృష్టం. భవిష్యత్తులో మరింత మంచి సినిమాలు తనకు రావాలని కోరుకుంటున్నాను. అలాగే సినిమాలోని పాటలు, రామ్ కిరణ్ డాన్స్ అద్భుతంగా అనిపించాయి. సినిమా కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం చాలా బాగా అనిపించాయి. నిర్మాణం విలువలు బాగున్నాయి. తొలి చిత్రంలోని ఎందరో సీనియర్ నటులతో నటించడం రామ్ కిరణ్ కు మరొక వరం అనుకోవచ్చు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com